




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

సోమవారం 23 జూన్ 2025


## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



### పుట్టపహాడ్‌లో ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 22):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసుకున్న దుండగులను వెంటనే శిక్షించాలని ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ లో శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఇది తెలుసుకున్న ఐక్య సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన చేపట్టి ప్రధాన చౌరస్తాపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహాని ధ్వంసం మిగతా 3లో

## ఉచిత పథకాల మీద ఉన్న ధ్యాస ఉచిత విద్యపై లేదు...



- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి
- "ప్రభుత్వ విద్యా వ్యవస్థను" నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు....
- కనీస వసతులు లేక విద్యకు దూరమవుతున్న నిరుపేద విద్యార్థులు
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య
- బోడుప్పల్లో 331వ వారం అంబేద్కర్‌కు జ్ఞానమాల సమర్పన

మేడిపల్లి, మేజర్ న్యూస్ (జూన్ 22): 3 లో

## పది లక్షల ప్రజాధనం వృధా...

○ సంవత్సరం క్రితమే ఆ రోడ్డులో పది లక్షల నిధులతో ప్యాచ్ వర్క్ చేపట్టారు ○ పనులు చేసి ఏడాది గడవక ముందే రోడ్డు మొత్తం తొలగించారు ○ మున్సిపల్ అధికారుల తీరుపై వ్యక్తమవుతున్న విమర్శలు

3 లో


దృఢంగా ఉన్న రోడ్డును జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 22):


## పాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న సబితాఇంద్రారెడ్డి

▸ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ▸ బిఆర్ఎస్‌లో చేరిన మర్యాద రాఘవేందర్ రెడ్డి ▸ మహేశ్వరంలో బలహీనపడుతున్న కాంగ్రెస్ పార్టీ


ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మెమోంటోను బహుకరిస్తున్న మర్యాద రాఘవేందర్‌రెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 22): కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి దాదాపుగా 18 నెలలు గడిచిన పాలనను గాలికి వదిలేసి కెసిఆర్‌ను తిట్టడం పనిగా పెట్టుకున్నారని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు.ఆదివారం మండలంలోని మాన్సాన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి మర్యాద రాఘవేందర్‌రెడ్డితో పాటు దాదాపు 300 మందికిపైగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామిలను పక్క పెట్టి కుర్చీని చూసుకోవ డామే సరిపోయిందని అన్నారు.నెలకు రెండు మూడు సార్లు ఢిల్లికి పోయిరావడం తప్ప రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవాన్ని రేవంత్‌రెడ్డి కించపరుస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు రెండు సార్లు రైతు భరోసా అందించిన మిగతా 3లో


బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి: బక్కని రవి మాదిగ



**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 22):** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని మ్మార్పీఎస్ మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ తెలిపారు. శనివారం రాత్రి మండలంలోని కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీస్ నూతన కమిటీ నియమించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..

ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుత జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటు వంటి లక్ష్యాలు అనగా వృద్ధుల వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగని కొనియాడారు మాదిగలనే చెప్పుకోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగతో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు. భవిష్యత్తులో మా జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను పూజా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది

నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ చాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది కల్వకోల్ ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక అధ్యక్షుడుగా కొండని కుమార్, ఉపాధ్యక్షుడుగాపెంజర్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా బక్కని సిద్ధులు , కార్యదర్శిగా బడుసు అనిల్,అధికార ప్రతినిధిగా గుడెపు మహేందర్ మాదిగ ,కోశాధికారిగా తిరుమలి కృష్ణ మాదిగ ,సలహాదారుడుగా బక్కని అశోక్ ,కార్య వర్గ సభ్యుడు గుడెపు రాజు ,ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగాఎర్ర భాను ప్రసాద్ మాదిగ ,ఉపాధ్యక్షుడుగా బక్కని సన్నీ సలహాదారుడుగా ఆశపల్లి సాకేత్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండని లక్ష్మణ్ మాదిగ, తిరుమలి యాదయ్య, ఆశపల్లి శంకరయ్య, కొండని మహేందర్, బక్కని రాజు, బక్కని రవీందర్, బక్కని అశోక్, కొండని శేఖర్ , తిరుమలి సుధాకర్, బడుసు ప్రవీణ్, కొండని యాదయ్య , పెంజర్ల రాజ్ కుమార్, ఎర్ర నవీన్, తిరుమలి జంగయ్య, గుడెపు శ్రీకాంత్, పెంజర్ల నరేష్,కొండని శ్రీకాంత్, కొండని వెంకటయ్య, తిరుమలి నర్సింహ, కొండని కుమార్,గ్రామ కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- బీజేపీ మండల అధ్యక్షులు నూకం రాజు ముదిరాజ్
- బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్
- ఆరుట్లలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 22): రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా చాటేందుకు నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు పాండాల జంగయ్య గౌడ్ సూచించారు. ఆదివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని, ఇదే మంచి అవకాశమని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ కన్వీనర్‌గా కొత్తపల్లి శేఖర్ గౌడ్, జాయింట్ కన్వీనర్‌గా మెండు శ్రీనివాస్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి, నాయకులు వెదిరే సుదర్శన్ రెడ్డి, కొంగర వెంకట్ రెడ్డి , మెండు వెంకట్ రెడ్డి, మంద మోహన్ రెడ్డి, గోగిరెడ్డి నర్సింహ రెడ్డి, కొత్తపల్లి మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆరుట్ల బీజేపీ నూతన గ్రామ కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు

# తరాలనాటి సంప్రదాయం బొడ్రాయి ఉత్సవం

- బొడ్రాయి ఉత్సవంలో పాల్గొన్న అమరేందర్‌రెడ్డి

**జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( జూన్ 22):** ప్రతి ఊరిలో జరుపుకునే బొడ్రాయి ఉత్సవం తరతరాల చరిత్ర కలిగినదని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్‌లో బొడ్రాయి మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తరతరాల నుండి సంప్రదాయంగా బొడ్రాయి పండగను ప్రజలు జరుపుకుంటున్నారని, గ్రామ నిర్మాణ సమయంలో గ్రామ పొలిమేరను నిర్ణయించి వైశాల్యానికి మధ్యభాగంలో నాభి శిల( బొడ్రాయి)ని ప్రతిష్ఠించి ఉత్సవాలను జరుపుతారని తెలిపారు. దీంతో ఊరువాడా చల్లగా ఉంటుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షులు బి.మహేందర్ యాదవ్, సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.శంకర్ యాదవ్,టీపీసీసీ కార్యదర్శి బాబురావు, జల్‌పల్లి అధ్యక్షుడు అహ్మద్ బామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వ హిస్తున్న అమ రేందర్ రెడ్డి



ప్రత్యే కంగా సన్మా నించిన నిర్వ హకులు

## పాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

*మొదటిపేజీ తరువాయి...* పూర్తి స్థాయిలో ఇవ్వలేదని ,రుణమాఫీ 2 లక్షల రూపాయలను పూర్తిగా అమలు చేయలేదని , ఔటర్ రింగ్‌రోడ్డు చుట్టు పక్కన ఉన్న 19 మండలకు చెందిన దాదాపు రెండు లక్షల మంది రైతుకు రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మహేశ్వరం మండల ఉన్న రైతులు వ్యవసాయం చేయడంలేదా అని అందుకే రైతు భరోసా గాంధీ భవన్ నుండి ఇవ్వాడంలేదని ప్రజల సొమ్మె ప్రజలకు అందించాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రైతులకు రైతు భరోసా, మహిళాలకు 2500, తూలం బంగారం, ఐదు వందలకు సిలండర్లు చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు , 4 వేల రూపాయలు ఆసరా పింఛన్లు అనేక పథకాలను విస్మరిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ...సొంత పార్టీలోకి వచ్చినందకు సంతోషంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ముఖ్యమంత్రి మాటలకు హామీలకు పొంతన లేదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి సబితాఇంద్రారెడ్డితోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం లేదని తెలిసి ప్రజల పక్షన పోరాడాలనే సంకల్పంతో బిఆర్ఎస్‌లో చేరుతున్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు నాయక్, నాయకులు అంబయ్య యాదవ్,పిఏసిఎస్ ఛైర్మన్ పాండు యాదవ్, వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మునగాపాటి నవీన్, కర్రోళ్ల చంద్రయముదిరాజ్, అనందం,ఎంఎ సమీర్, కర్నాటి మనోహర్, ప్రభాకర్‌రెడ్డి, అంజనేయులు గౌడ్, బాల్‌రాజ్, చారీ, కుమార్, రామ్‌రెడ్డి,శ్రీవారెడ్డి, లింగం, అదిల్, బాలయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా పూర్వవిద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం

- విద్యనేర్పిన గురువులతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న ఏఎమ్ సి మాజీ చైర్మన్ బికెఆర్‌కు పూర్వవిద్యార్థుల సత్కారం



**మాద్గుల, మేజర్ న్యూస్ ( జూన్ 22):** మాద్గుల మండలం కొల్లులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 పదవతరగతి బ్యాచ్ కు చెందిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 30 మంది పూర్వవిద్యార్థులు హాజరై తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బుచ్చయ్య, సూర్యప్రకాష్,రామనాథం, సుజీవన్ రావు, హకీమ్, శ్రీనివాస్ లతో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొల్లులపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు, ఏఎమ్ సి మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ ఉన్నతికి కారణమైన కొల్లులపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న ఏఎమ్ సి మాజీ చైర్మన్ కు పూర్వవిద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎమ్ సి మాజీ చైర్మన్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. అనంతరం పూర్వవిద్యార్థులంతా తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ సాయంత్రం వరకు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు జవాజీ శేఖర్, పిట్టల జంగయ్య, జి. శేఖర్, వై.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత పథకాల మీద ఉన్న ధ్యాస ఉచిత విద్యపై లేదు...



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జూన్ 22):
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఉచిత పథకాల మీద ఉన్న సోయి..ఉచిత విద్యపై లేదని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు.ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 331వ జ్ఞానమాల సమర్పించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా విధానాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో సరైన టాయిలెట్లు,తరగతి గదులు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఎంతోమంది నిరుపేదలు విద్యకు దూరమవుతున్నారని అన్నారు.

ఉచిత పథకాలపై ఉన్న ధ్యాస ప్రభుత్వ పాఠశాలలపై లేకపోవడం అత్యంత బాధాకరమని,బడ్జెట్లో అరకొర నిధులు విడుదల చేసి ప్రభుత్వాలు చేతులు దులుపుకుం టున్నాయని నత్తి మైసయ్య మండిపడ్డారు.ఒకవైపు ప్రైవేట్ సంస్థలపై నియంత్రణ లేకపోవడంతో లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించలేని బడుగు బలహీన వర్గాల ప్రజలు మెరుగైన విద్యను అందుకోలేక పోతున్నారని,ఓట్ల కోసం, సీట్ల కోసం ఇబ్బడి ముబ్బడిగా అనవసర ఉచిత పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను సోమరులుగా తయారు చేయడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దివాలా తీస్తున్నాయని, ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ప్రజలకు మెరుగైన ఉచితంగా మెరుగైన విద్య, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తే పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందుతారని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన విద్యా హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకుంటారని,ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య,బండారి సాయి,యేసు రాజు,బెక్కం శివ,చిల్ల అంజయ్య, బి ఆర్ ఎస్ అంబర్ పేట్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ యూసఫ్, భవన నిర్మాణ సంఘం సభ్యులు ఓలేటి రామకృష్ణ,పరుచూరి బాలాద్రి, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పది లక్షల ప్రజాధనం వృధా...


దృఢంగా ఉన్న రోడ్డును జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

**వికారాబాద్, మేజర్న్యూస్ (జూన్ 22)**ః వికారాబాద్ మున్సిపల్కి టియుఎఫ్ఐడిసి కింది విడుదలైన 60 కోట్ల (అప్పు) నిధులతో పట్టణంలో పలు చోట్ల సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. పట్టణంలో పలు ప్రాంతాలలో ఉన్న సీసీ రోడ్లు శిథిలావస్థకు చేరడంతో వాటిని తొలగించి నూతన సీసీ రోడ్లు వేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా 25వ వార్డు గాంధీ కాలనలో పాత పోలీస్ స్టేషన్ ముందు వేస్తున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణంపై పట్టణ ప్రజల నుండి అసంతృప్తి చెలరేగుతుంది. పాత సీసీ రోడ్డు దృఢంగా ఉన్నప్పట్టికి దాన్ని పూర్తిగా తవ్వేశారు. అంతేకాకుండా ఆ రోడ్డులో కేవలం సంవత్సరం క్రితమే 10 లక్షల నిధులతో ఒక వైపు సీసీ రోడ్డు వేయడంతో పాటు అక్కడక్కడ శిథిలమైన రోడ్డును మరమ్మత్తులు చేశారు. 10 లక్షల రోడ్డును రేపేర్ చేసి సంవత్సరం గడవకముందే తాజాగా దాన్ని తవ్వేయడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. మంచిగా ఉన్న రోడ్డును తవ్వేశారని అధికారులపై మండిపడుతున్నారు. ఒక వేల ఆ రోడ్డును తొలగించే అభిప్రాయమే ఉంటే 10 లక్షలతో ఎందుకు ప్యాచ్ వర్క్ పనులు చేయించారని ప్రశ్నిస్తున్నారు. ముందు ప్రణాళిక లేకపోవడంతో 10 లక్షల ప్రభుత్వ నిధులను మట్టి పాలు చేశారని మండిపడుతున్నారు. పలు కాలనీలో రోడ్లు లేక నిత్యం అవస్థలు పడుతున్నామని రోడ్లు లేని కాలనీలో వికారాబాద్ పట్టణంలో అనేకంగా ఉన్నాయని అక్కడ రోడ్లు వేయాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాని దృఢమైన రోడ్డును తొవ్వడమే కాక తాజాగా వేసిన రోడ్డును కూడా తవ్వి ప్రజా ధనాన్ని వృదా చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ పనుల వెనుక స్థానిక నాయకుల పాత్ర, ఓ నాయకుడి స్వార్థం ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వారి ప్రోత్సాహంతోనే మున్సిపల్ అధికారులు రోడ్డును తొలగించి మళ్లీ నూతన రోడ్డు పనులు ప్రారంభించారని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ప్రజల ఆరోపణలపై సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి ఉన్న రోడ్డును తవ్వి మరల రోడ్డు వేయడానికి గల కారణాలను వెల్లడించాలని, అదేవిధంగా వికారాబాద్ మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ సుధీర్ ఈ విషయంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం


**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు**

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 22):
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర మైండ్లను అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, కొమ్ము శ్రీనివాస్, పెంటయ్య, మురళి, భాను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి...

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 22):**
పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కుల్కచర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుడుగా, డాక్టరేట్ గా, విద్యాసంస్థల చైర్మన్, వైద్యుడుగా పేరున్న పరిగి నియోజకవర్గం శాసనసభ సభ్యుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి, పరిగి నియోజకవర్గం ప్రజలకు సేవచేస్తూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల్ జోన్ నుంచి చార్మినార్ జోన్ లో విలీనం చేయుటకు పట్టువదలని విక్రమార్కుడిగా పోరాటం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి కచ్చితంగా రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడుగా జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు విజయం సాధించడంలో కృషి చేశారని అన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



మొదటిపేజీ తరువాయి... చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన అంబేద్కర్ యువజన సంఘం, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి దుండగులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, మండల దళిత యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ - కుర్ర శివకుమార్ గౌడ్



**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 22:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 17వ డివిజన్ వినాయక నగర్ కాలనీలో జరుగుతున్న సీసీరోడ్ల పనులను ఆదివారం మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పరిశీలించారు.అనంతరం కుర్ర శివకుమార్గౌడ్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనులనుల్లో నాన్యతా ప్రమాణాల ను అధికారులతో కలిసి పర్యవేక్షిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదికారులకు సూచించారు.కాలనీ అధ్యక్షుడు అరుణ్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# అక్షయ ఎంక్లేవ్ కాలనీలో నూతన కమిటీ ఏర్పాటు

- రామారం గిరి గౌడ్ అధ్యక్షుడు - ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాస్
- కాలనీ అభివృద్ధికి ప్రతి నిమిషం కృషి చేస్తానన్న నూతన అధ్యక్షుడు




**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 22):**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన అక్షయ ఎంక్లేవ్ ఫేస్-1 కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియలో కాలనీ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో రామారం గిరి గౌడ్ అధ్యక్షుడిగా, జే. కరుణ ఉపాధ్యక్షుడిగా, కె. శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.ఇలానే టి. ఇంద్రశేఖర్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా, బి. గంగజాల కోశాధికారిగా ఎంపికయ్యారు. ముఖ్య సలహాదారుగా రామారం నర్సింహ గౌడ్ వ్యవహరించనున్నారు. కమిటీ సభ్యులుగా వి. గోపాల్ గౌడ్, సైదులు, రమేష్, లక్ష్మీనారాయణ, మహేందర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామారం గిరి గౌడ్ మాట్లాడుతూ -"నాపై నమ్మకంతో అధ్యక్ష పదవికి ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు. కాలనీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తాం" అని తెలిపారు.

## అక్రమ లే అవుట్ నిర్వాహకులతో

# ఇళ్లల్లోకి నీళ్లు వచ్చే ప్రమాదం

- శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ కు వినతి
- మాజీ కార్పొరేటర్ జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి



**బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 22):** అక్రమ లే అవుట్ నిర్వాహకుల వల్ల కాలనీలోని ఇండ్లల్లోకీ నీళ్లు చేరే ప్రమాదం ఉంది, అనే 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిల్లెల్ల అరుణ ప్రభాకర్ రెడ్డి మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లేకపోవడంతో శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్ కు వినతి పత్రం అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనీ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్లోని సీతా హోమ్స్ కాలనీ పక్కనే ఉన్న అగ్రికల్చరల్ భూమి నాలాను పూడ్చివేసి అక్రమ లేఅవుట్ చేయడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడైపోయి, సీతా హోమ్స్ కాలనీలోని డ్రైనేజీ తో పాటు వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేక స్తంభించిన డ్రైనేజీ నీరు గురించి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదని కాలనివాసులతో మాజి ప్రజాప్రతినిది ఆవేదన వ్యక్తం చేశారు. సీతా హోమ్స్ కాలనీ ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉన్నందున వెంటనే చర్యలు తీసుకుని సీతా హోమ్స్ కాలనీ పై ఉన్న కాలనీల నుండి చైతన్య స్కూల్ మీర్ పేట్ మెయిన్ రోడ్డు పై నుండి వచ్చే వర్షపు నీరు దిగువ ఉన్న సీతా హోమ్స్ కాలనీలోకి చేరి వరద నీరు ఎటు వెళ్లలేక కాలనీలోనే నిలిచిపోతుందని అన్నారు. వెంటనే అక్రమ లేఅవుట్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని పోసిన మట్టిని తొలగించాలని కోరుతూ, వర్షం నీరు బయటకు వెళ్లే మార్గము లేక నీరు నిలిచిపోతున్నందున చిన్నపాటి వర్షానికి పక్కపక్కనే ఉన్న టి ఎస్ ఆర్ నగర్, న్యూ బాలాజీ నగర్, శివ సాయి నగర్ పేస్ ఫోర్, కాలనీలలో ఇళ్లల్లోకి వరద నీరు చేరే ప్రమాదం ఉన్నందున వెంటనే తగిన చర్యలు చేపట్టి సాధ్యమైనంత త్వరలో కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి కోరారు. కాలనీ ప్రజల పక్షాన మాజీ ప్రజాప్రతినిధిగా కాలనీవాసుల కోరిక మేరకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ వినతి పత్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగిందని అరుణ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యా, ఉద్యోగాల్లో మాదిగలు నైపుణ్యం పెంచుకోవాలి

- అణగారిన వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్
- జులై 7న ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 22): విద్యా, ఉద్యోగాలలో వర్గీకరణ పలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి, 30 ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వరకే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇన్చార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాలు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలాపూర్ మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి రఘువరన్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇన్చార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి ఉపేంద్ర మాదిగ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేద్దాం. అసమానతలు లేని నూతన సమాజమే లక్ష్యంగా ముందుకు నడుద్దామని అణగారిన వర్గాలకు అండ ఎం ఆర్ పి ఎస్ జెండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మాదిగల శ్రేణులందరికీ వచ్చేనెల జూలై 7వ తేదీన మాదిగల ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యా, ఉద్యోగాలలో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం తెలుసుకోవాలని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని అన్నారు. ఈ 30 ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వరకే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని, ఉపేందర్ మాదిగ తెలిపారు. ఎం ఆర్ పీ ఎస్ మాదిగల కోసమే ఏర్పాటుచేసిన మాదిగల వరకే పరిమితం కాలేదని ఈ సమాజంలో పీడింపబడుతున్న ప్రతి వర్గం పక్షాన నిలబడి పోరాటం నిర్వహించిందని, పాలకులు విస్మరించిన ప్రతిపక్ష పార్టీలు, పట్టించుకోని సమస్యలను ప్రజల పక్షాన ఏజెండాగా చేసుకొని పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని అన్నారు. ఆరోగ్యశ్రీ అయిన, వికలాంగుల పెన్షనైన వృద్ధులు వితంతు వుల పెన్షన్లు అయినా ఆకలి కేకలు పోరాటంతో రేషన్ కోట బియ్యం ఫాస్ట్ ట్రాక్ కోర్టులైన ఇలా ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించింది అని గుర్తు చేశారు. అప్పుడు అంబేద్కర్ ఉన్నప్పటినుండి నేటి వరకు మిగిలిన ఉన్న సమస్యల పరిష్కారం కోసం పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు.

విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో పొందుపరచి న ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదికన అందకపో వడం వల్లనే మాదిగలు అన్ని రంగాలలో వెనుకబడి పోయారని అన్నారు. అందుకు జనాభా ప్రతిపాదికన ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్లు రాజీలేని పోరాటం సాగించారని పేర్కొన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమల్లోకి వచ్చిందని, మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ల దక్కాయి. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని కోరారు. అందుకోసం వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ దేశంలో 100 శాతం సక్సెస్ రేట్ ఉన్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ గారేనని, వారి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోసం అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణ కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వచ్చేనెల జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైనా ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగురవేయా లని, ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాలను పునర్నిర్మాణం చేసుకొని మాదిగలను శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు. అదేవిధంగా జులై 31న అవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఒక పండుగ వాతావరణంలో ఎంఆర్పిఎస్ జెండాలు ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఇందిరా మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు పుట్టగళ్ల రాము మాదిగ, అధికార ప్రతినిధి వంక ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ గ్రామ అధ్యక్షులు వంక ప్రభాకర్ మాదిగ, ఎం ఎస్సి అధ్యక్షులు బోడ ప్రవీణ్ మాదిగ, ఎమ్మా ర్పీఎస్ నాయకులు వంక శ్రీకాంత్ మాదిగ, పుట్ట గళ్ళ రాహుల్ మాదిగ, చీర్ర బలరాం మాదిగ, అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

- విజేతలకు బహుమతులు అందజేసిన ముఖ్య అతిథులు



కందుకూరు, మేజర్న్యూస్ (జూన్ 22): కందుకూరు మండలం బైరాగిగూడ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ సీజన్-4 ఆదివారం విజయవంతంగా ముగిసాయి. విజేతగా నిలిచిన బైరాగిగూడ చత్తస్ టీమ్కు కటికెల శ్రీకాంత్ 15 రూపాయల నగదు,షీల్ట్ అందించారు. రెండవ స్థానంలో నిలిచిన కింగ్స్ టీమ్కు ఎలిమినేటి దేవేందర్ గౌడ్ 10 వేల నగదు, షీల్ట్ అందించారు. కార్యక్రమంలో మైసయ్య, పి.సత్యనారాయణ గౌడ్, పి.వెంకటేష్ గౌడ్, వై.అశోక్, ఇమ్రాన్, పి,బాబు, జి.బాబు, పి.నాగార్జున, పి.శివ, సుధాకర్, ఏ.సాయి, వై అనిల్, పి.సతీష్, పి.యశ్వంత్, పి.లక్కి, బన్నీ, చరణ్,సందీప్, శ్రీధర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

- మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



పలు డివిజన్లోనీ కాలనీలలో పర్యటించిన రాఘవేంద్ర రెడ్డి.

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 22): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ గడ్డం ఎన్మేవ్ హనుమాన్ నగర్ లలో బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు. కాలనీలోని ప్రధాన సమస్యలు రోడ్లు డ్రైనేజీలు పార్కులు వాటి అభివృద్ధి వీధిలైట్లకు విద్యుత్ కొరత మంచినీటి సమస్య తదితర విషయాలను కాలనీవాసులు బోయపల్లి రాఘవేంద్ర దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రధాన సమస్యలను మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో మాట్లాడి అతీతొందరలో పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం ఎన్మేవ్ హనుమాన్ నగర్ అధ్యక్షుడు నరసింహ గౌడ్, కృష్ణ, రంజిత్ రెడ్డి, రాజు, లచ్చిరెడ్డి, నాగిరెడ్డి, జంగారెడ్డి, రాకేష్ రెడ్డి, సురేష్,వెంకటేష్ గౌడ్, కృష్ణారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో

# నూతన కార్యవర్గం ఏర్పాటు



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 22):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో న్యూ గాయత్రి నగర్ ఫేస్ టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఒంటేరు నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ఆలయ కమిటీ భాస్కర్ ఉపాధ్యక్షుడిగా విక్రమ్ ప్రధాన కార్యదర్శిగా భారత్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామకృష్ణ, ట్రెజరర్ గా రంగనాయకులు, రజిని, సభ్యులు సునంద, నాగశ్రీ, హరిప్రకాష్, ఎం.భాస్కర్, శ్రవణ్, యశ్వంత్, తేజ, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీని మాజీ కమిటీ అధ్యక్షులు నాగేశ్వరరావుని ప్రధాన కార్యదర్శి పండారయ్యను సన్మానించారు. ఈ కొత్త కమిటీ దేవుని ఆశీస్సులతో ఆలయాభివృద్ధి కోసం, భక్తుల సౌకర్యం కోసం కృషి చేస్తుందని ఆకాంక్షిద్దామని సభ్యులందరి సహకారం కోరారు.

# ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన

## ఆక్సీకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రాంపల్లిలో సేవా కార్యక్రమం



వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్‌లు

**కీసర,మేజర్ న్యూస్, (జూన్ 22):** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆక్సీకేర్ హాస్పిటల్ ఎండీ చైతన్య రెడ్డి సూచించారు. కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఈస్ట్ హనుమాన్ నగర్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆక్సీకేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. ఇందులో కంటి పరీక్షలు, రాండమ్ బ్లడ్ షుగర్, బీపీ, ఈసీజీ, పల్స్, ఆక్సిమెట్రీ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ సివారేఖ కంటి పరీక్షలు నిర్వహించారు. వృద్ధులు, మహిళలు, యువతీయువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ ఇలాంటి శిబిరాలను ఉపయోగించుకోవాలి. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఆరోగ్యకర జీవితానికి కీలకం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి. ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎ. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. శ్రీధర్, జాయింట్ సెక్రటరీ ఎస్. బ్రహ్మయ్య, కోశాధికారి బి. శ్రీనివాసచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కె. వెంకట్ రెడ్డి, వెంకటేష్, సలహాదారులు డివి. సత్యనారాయణ, కేసి. సురేష్, కె. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చు

## - పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



యోగా కేంద్రంలో యోగాసనాలు వేస్తున్న మాజీ చైర్మన్ బోయవల్లి కొండల్ రెడ్డి.

ఘటకేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( జూన్ 22) : నిత్యం యోగా సాధన చేయటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయవల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ యాదాద్రీ పార్కులోని యోగా కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ కార్మికులకు శాలువాతలో సత్కరించి, మొక్కలు నాటారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఒత్తిడి నుండి ఉపశమనం కలగడానికి యోగా ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఆరోగ్యకరమైన జీవితం గడపడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాధన చేయాలని దీంతో శారీరక దారుడ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. పిల్లల నుండి వృద్ధుల వరకు యోగాను నిత్య కార్యక్రమంగా పాటించాలని సూచించారు. యాదాద్రీ పార్కు వద్ద అభివృద్ధి చేసిన క్రీడా ప్రాంగణాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలగొని వెంకట స్వామి గౌడ్, కొంతం ఎట్టల్ రెడ్డి, నానావత్ జితేందర్ నాయక్, రాఘవరెడ్డి, భైర ఐలయ్య, శ్రీనివాస్, రమేష్, పండు, నర్సింహా, వెంకట్, తిరుపతి, లోకేష్, మోహన్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# "వికసిత్ భారత్" సభకు మేడ్చల్ నుంచి విశేష మద్దతు

## ఈటలకి తోడుగా... ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 100 వాహనాల ర్యాలీ



వికసిత్ భారత్ సంకల్ప సభకు భారీ ర్యాలీని ప్రారంభించి తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 22):** దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు 11 సంవత్సరాలు, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడిగా ఈటల రాజేందర్ సంవత్సర కాలం పూర్తి కావడంతో సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన "వికసిత్ భారత్ మహా క్రతువు" సభకు మేడ్చల్ నియోజకవర్గం నుంచి భారీ మద్దతు లభించింది. ఈ సభలో "నేను సైతం ఈటల కి తోడుగా" అంటూ మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో 100 పైగా వాహనాల్లో కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జెండాలు, బ్యానర్లు చేతబట్టి నినాదాలతో ఊరేగిపోతూ సభ ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ – "ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. మల్కాజిగిరి ఎంపీగా ఈటల ప్రజాసేవ కొనసాగేందుకు మద్దతుగా మేమంతా సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు.ఈ ర్యాలీ ద్వారా మేడ్చల్ నియోజకవర్గంలో బీజేపీ శ్రేణుల్లో గట్టి ఉత్సాహం నెలకొందని నాయకులు పేర్కొన్నారు.

# శానిటేషన్ కార్మికులకు సన్మానం - చీరలు, బట్టల పంపిణీ



**కీసర,మేజర్ న్యూస్ (జూన్,22):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నేతాజీ నగర్ కాలనీలో ఆదివారం మున్సిపల్ శానిటేషన్ కార్మికుల కోసం అభినందన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి లుహాజరై కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, "శానిటేషన్ కార్మికులు ఎండ, వానలను లెక్కచేయకుండా పనిచేస్తున్నారు. వారి సేవలకు గుర్తింపుగా చిన్నపాటి సత్కారం అందించడం మన బాధ్యత," అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కేశవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది కార్యక్రమంలో సత్ స్పందనతో పాల్గొనడం గమనార్హం.

# ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 22): పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డికి కచ్చితంగా మంత్రి వర్గంలో చోటు దక్కాలని అన్ని విధాలుగా అర్హులు అని దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఎన్ని కష్టాల్లో ఉన్న ఎన్నో పార్టీలు తనకు ఆఫర్ చేసిన పార్టీకి అన్యాయం చేయొద్దని ఉద్దేశంతోటి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలిచినటువంటి వ్యక్తి ఏకైక వ్యక్తి డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అని తెలిపారు. పార్టీ కోసం ఎంతో కష్టపడి తన ఆస్తులను కూడా లెక్క చేయకుండా పరిగి ప్రజలకు సేవ చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని బతికించిన వంటి వ్యక్తి అని అన్నారు. దయచేసి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గేకి రాహుల్ గాంధీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ హోదాలో ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యే డాక్టర్ టి .రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత ...



**మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (జూన్23):** మోమిన్ పేట్ మండల కేంద్రంలో విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా సోమవారం మోమి న్ పేట్ మండల పరిధిలోని అమ్రాదికుర్దు, అమ్రాది కలన్ ,కొత్త కోల్ కుంద ,పాత కోల్ కుంద ,రావులపల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశం తెలిపారు.విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# కార్పొరేటర్ శ్రవణ్ నీకు దమ్ముంటే సొంత డబ్బులతో సేవ చేయి

## మహనీయుల విగ్రహాల ఏర్పాటు అడ్డుకుంటే గుణపాఠం చెబుతాం : మహేష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ పై బహుజన మహనీయుల విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటే సహించేది లేదని, మల్కాజిగిరిలో బీసీలు, దళితు లు అందరం ఏకమై కార్పొరేటర్ శ్రవణ్ కు తగిన సమయంలో, తగిన రీతిలో గుణపాఠం చెబుతామని బిఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు దూలం మహేష్ గౌడ్ హెచ్చరించారు. సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, శ్రీకృష్ణ స్వామి ముదిరాజ్, గద్దర్, సర్వాయి పాపన్న గౌడ్ తదితర మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవలే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గ్రేటర్ కమిషనర్ ఆర్ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పిం చగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఆ మహానుభావు ల విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం గర్హనీయమన్నారు. కార్పొరేటర్ శ్రవణ్ బిసి ల ఓట్లతో గెలిచి ఇప్పుడు బీసీలకు వ్యతిరేకంగా వ్యవహారించడం, మహనీయుల విగ్రహాలను అడ్డుకుండటం హేయమైన చర్య అన్నారు. అగ్రకుల అహం కారంతో వ్యవహరిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్, నీకు నిజంగా దమ్ముంటే ప్రజలకు సేవ చేయాలి. సొంత డబ్బులు వెచ్చించి మహనీయులు విగ్రహాలను ఏర్పాటు చేసి నీ చిత్తశుద్ధి చాటు కోవాలి గాని, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేయిస్తున్న మహనీయులు విగ్రహాలను అడ్డుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. నీవు బిసిల పట్ల ఎంత వివక్ష చూపుతున్నా రో దీంతో అర్థమవుతుందన్నారు. బిసిలతో పెట్టుకున్న వాడు ఎవడూ రాజకీయంగా ఎదిగినట్టు చరిత్రలో లేదన్నారు. శ్రవణ్ ఇకనైనా నీ పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే రాజకీయంగా నీకు భవిష్యత్ ఉండదని హెచ్చరించారు.మల్కాజిగిరిలో పార్టీలక తీతంగా బిసీలు ఏకం కావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిలు శాసించే స్థాయికి ఎదగాలని దూలం.మహేష్ గౌడ్ ఆకాంక్షించారు.

# స్త్రీ సాధికారత తోనే దేశ పురోగమనం

- అటల్ బిహారీ వాజ్పేయి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావ్య కిషన్ రెడ్డి
- మహిళా సేన సేవా సమితి ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ప్రారంభం






హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్త్రీ సాధికారకతోనే దేశ పురోగమనం సాధ్యమవుతుందని అటల్ బిహారీ వాజ్పేయి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కావ్య కిషన్ రెడ్డి అన్నారు. బిజెపి పాలనలో ప్రధాని మోడీ మహిళల అభివృద్ధికి చేస్తున్న కృషి వెలకట్టలేనిదని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం అబిడ్స్ లోని జయ ఇంటర్నేషనల్ హొటల్లో ఎగ్జిబిషన్ ఫర్ లేడీస్ ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని మహిళా సేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు సంధ్య లక్ష్మి , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కవిత ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కావ్య కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, బీసీ కమిషన్ మాజి చైర్మన్ వకుళ భరణం కృష్ణమోహన్, మిస్ ఆసియా సుధా జైన్ లతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం అతిధులు, నిర్వాహకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.. మహిళలు ఇంటి వద్ద తయారుచేసిన వివిధ ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్లో పెట్టడం సంతోషకరమన్నారు. ఇవి వారి ఉత్పత్తులకు వేదికలుగా నిలుస్తాయని కొని ఆడారు. ప్రతి ఒక్క మహిళ తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల అభివృద్ధి కోసం మహిళా సమృద్ధి, 33% రిజర్వేషన్లు తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం ఎగ్జిబిషన్లోని వివిధ రకాల వంటకాలు, చేతితో తయారుచేసిన ఎంబ్రాయిడింగ్ దుస్తులు, వెదురు బుట్టలు, ఆరోగ్యానికి సంబంధించిన ఉత్పత్తులు, వివిధ రకాల కాస్మోటిక్ ఉపకారణాలు, రకరకాల రుచులతో తయారు చేసిన వంటకాలను నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. ప్రతి ఒక్కరిని ఆసక్తిగా వారి ఉత్పత్తులపై ప్రశ్నించి, వ్యాపార అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వాహకులు అతిధులను ఘనంగా సన్మానించి, గుర్తుగా మెమొంటూ లను అందజేశారు. ఈ ఎగ్జిబిషన్ నేటి నుంచి మూడు రోజులపాటు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు సంధ్యా లక్ష్మి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బీసీ దళ్ చైర్మన్ కుమార స్వామి దుంద్ర, నటుడు డాక్టర్ పవన్ కుమార్, అనిత, పవన్, స్టాల్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్య భద్రతకు అనుగుణంగా ఓపెన్ జిమ్స్ ఏర్పాటు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఫిట్నెస్పై అవగాహన పెంచే లక్ష్యంగా ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని శ్రీరామ హిల్స్ కాలనీలో రూ.8.15 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. శివ హిల్స్ కాలనీలో రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్, రూ.2.50 లక్షలతో పవర్ బోర్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు జైపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, స్వామి గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాధవ రెడ్డి, మోహన్ రెడ్డి, సుధాకర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట్లోని డిల్లీ పబ్లిక్ స్కూల్లో యాంటీ డ్రగ్స్ ఆవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ నార్కోటిక్స్ ఏన్ఫోర్స్మెంట్ వింగ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః యాంటీ-డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమం శనివారం బౌకంపేట్లోని డిల్లీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నార్కొటిక్స్ ఏన్ఫోర్స్మెంట్ వింగ్ ఇన్స్పెక్టర్ జి. ఎస్. డేనియల్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా విద్యార్థులందరిచేత డ్రగ్ మహామ్మారిని పారద్రోలుదామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రైనా భట్, సీనియర్ హెడ్మిస్ట్రెస్ షర్మీల గణపతి,సబ్ ఇన్స్పెక్టర్ సి. వేంకటరాములు,కానిస్టేబుల్ మహ్మద్ ఇమ్రాన్తోపాటు వింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నకిలీ జాబ్ రాకెట్ గ్యాంగ్ను పట్టుకున్న నగర టాస్క్ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అమాయకులకు వీసాలు ,జాబ్లను ఇప్పిస్తామంటూ నమ్మించి మోసగించిన ఘరానా గ్యాంగ్ను నగర టాస్క్ఫోర్స్ పోలీసులు ఇద్దరు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి 9 పాస్ పోర్టులు,రెండు సెల్ఫోన్లు,వీసా కాపీలను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....నసీమ్ భాను,సయ్యద్ అదిల్,ఫాతీమా,రేఖలుకల్సి సులభంగా డబ్బులు సంపాదించేందుకు అమాయకులను న మ్మించి మోసం చేసేందుకుగాను విదేశీ వీసాలు,జాబ్సలను ఇప్పిస్తామంటూ అమాయకలను నమ్మించి మోసగించేందుకు తగిన పథకాన్ని రచించారు. ఇందుకుగాను వీర ంతా మొదట కన్సల్టెన్సీ సెంటర్ను ప్రారంభించి, మోసాలకు పాల్పడడం ప్రారంభించారు. అంతేగాక,వీరు సోషల్ మీడియా,ఫేస్బుక్ల్లో ఆకర్షణీయమైన ప్రకటనలు ఇవ్వడంతో, నిరుద్యోగులు వారి ప్రకటనలకు ఆకర్షితులై,చివరికి నిండా వీరి చేతిలో మోసపోవడంతో, మోసపోయిన బాధితులు టాస్క్ఫోర్స్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో,టాస్క్ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి బాధితులను మోసగించిన వారిమీద పూర్తి నిఘాను ఉంచి,ధర్యాప్తు చేపట్టినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. సౌత్ జోన్ టీమ్ పోలీసులు ప్రత్యేకంగా లాలాగూడ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించగా, ఈ దాడుల్లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని,వీరివద్దనుంచి పాస్ పోర్టులు,సెల్ఫోన్లు,వీసా కాపీలను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిని లాలాగూడ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. తప్పించుకుని తిరుగుతున్న వారికోసం తమ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడి కేసులో సౌత్ జోన్ ఇన్స్పెక్టర్ ఎస్. రాఘువేంద్ర,ఎస్.ఐ.లు ఎం.మహేష్,కె.నర్సింహులు,సంజుజ్ జమా,జి. ఆంజనేయులు,ఎన్. నవీన్తోపాటు సౌత్ జోన్ టీమ్,లాలాగూడ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన

## జీహెచ్ఎంసీలో భారీగా బదిలీలు


చార్మినార్, మేజర్ న్యూస్: అవినీతి ఆరోపణల నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషర్ ఆర్.వి.కర్ణన్ పలువురు టౌన్ ప్లానింగ్ అధికార్లను బదిలీ చేశారు. బల్దియా పరిధిలో మొత్తంగా 27 మంది టౌన్ ప్లానింగ్ అధికారుల బదిలీచేశారు. పలువురిపై అవినీతి ఆరోపణలు, పలు అధికార్ల పనితీరు కారణంగా బదిలీలు చేపట్టారు. రైట్ రూట్ జాన్ తానై అన్న టైటిల్ తో టౌన్ ప్లానింగ్ అధికార్ల అవినీతిపై సూర్యలో ఈ నెల అనగా జూన్ 20వ తేదీన ప్రత్యేక కథనం వచ్చిన విషయం తెిసిందే. ఇలా అవినీతి ఆరోపణలు టౌన్ ప్లానింగ్ అధికార్లపై రావడంతో పలువురు అధికార్లను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ బదిలీచేశారు.

## శ్రీ పైన్నీరు ముత్యాలమ్మ దేవాలయంనూతన కమిటీ ఎన్నిక చైర్మన్ గా దోరేటి ఆనంద్ గుప్తా



చార్మినార్, మేజర్ న్యూస్: ఆషాడ మాసం బోనాల జాతరను పురస్కరించుకొని దూద్ బౌలి శ్రీ పైన్నీరు ముత్యాలమ్మ దేవాలయం చైర్మన్ గా దోరేటి ఆనంద్ గుప్తా .ప్రధాన కార్యదర్శిగా నర్సింహారావు ముదిరాజ్ నియమితులయ్యారు ఆదివారం దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వెంకటాచలం ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా శ్రీనివాసచారి . సుధాకర్ గుప్తా కొక్కల సత్యం. ఆర్గనైజేషన్ సెక్రటరీగా ప్రమోద్ కుమార్. కార్యదర్శిలుగా టి శ్రీధర్ గౌడ్. ఏ మనీష్ గౌడ్ లు కోశాధికారిగా బుస సంతోష్ గుప్తా . ముఖ్య సలహాదారులుగా బాలకిషన్ ముదిరాజ్, వరకాల యాదగిరి, కల్పవూరి శ్రవణ్ కుమార్. ఆహ్వాన కమిటీ చైర్మన్లుగా పులిపాటి రాజేష్ అక్కల అజయ్ కుమార్ లతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్గా నియమితులైన దోరేటి ఆనంద్ గుప్త మాట్లాడుతూ ఉమ్మడి దేవాలయ ఊరేగింపు కమిటీలో సభ్యత్వం కలిగిన శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తన వంతుల కృషి చేస్తానని ఆయన తెలిపారు జూలై 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కొంపల్లి మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రూ.21,60,500 విలువ గల 56 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వివేకానంద లబ్ధిదారులకు అందజేశారు. డివిజన్ల వారీగా... 125 డివిజన్ కు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు రూ.4,30,000 రూపాయలు, 127 డివిజన్ కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సుమారు 4,51,500 రూపాయలు అందజేశారు. 127 డివిజన్ కు చెందిన 11 మంది లబ్ధిదారులకు సుమారు 4,51,500 రూపాయలు అందజేశారు. 128 డివిజన్ కు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు సుమారు 2,89,500 రూపాయలు పంపిణీ చేసారు. 131 డివిజన్ కు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సుమారు 1,60,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేశారు.132 డివిజన్ కు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సుమారు 1,67,500 రూపాయలు పంపిణీ చేశారు. నిజాంపేట, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన 17 మంది లబ్ధిదారులు 6,62,000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామన్నారు. ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తరఫున ఈ సాయం ఎంతో అవసరమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయరామి రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, నవాబ్, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్ బైగ్, మూసాఖాన్, శివ నాయక్, ఖుర్షీదా బేగం, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు కార్తీక్ గౌడ్, సుధాకర్, గౌస్, షకీల్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, ప్రభాకర్ గుప్త, శేఖర్ రావు, బసవరాజు, సంపత్ మాధవ్ రెడ్డి, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సంపత్ గౌడ్, యేసు, నదీమ్, విజయ్ హరీష్,బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియో గీతాంజలిలో ఘనంగా యోగా ఉత్సవాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆరోగ్యకరమైన జీవితానికి మూలస్తంభమైన యోగా ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలనే లక్ష్యంతో నియో గీతాంజలి విద్యాసంస్థల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తమ స్కూల్ ఆటస్థలంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, వివిధ యోగాసనాల ప్రాధాన్యతపై శాస్త్రీయంగా అవగాహన కల్పించడమే కాకుండా, శ్వాస – ఉచ్ఛ్వాస,నిశ్వాసల నియంత్రణ ద్వారా మనిషి శరీరాన్ని మరియు మనస్సును ఎలా క్రమబద్ధీకరించుకోవచ్చో ప్రాక్టికల్ డెమోలతో వివరిస్తూ ఉపాధ్యాయులు మార్గనిర్దేశనం చేశారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రాణాయామం, యోగాసనాలను ఏకాగ్రతతో చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ సురేష్ , అకడమిక్ డైరెక్టర్ రమాదేవి పేర్ని , ప్రిన్సిపాల్ రఘుబాల పసుపులేటి , ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కళ్ళెం శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. అమెరికాలోని బర్లింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ ఇటీవల సంఘ సేవకులు, విద్యుత్ శాఖ అధికారి కళ్ళెం శ్రీనివాస్ రెడ్డికి డాక్టరేట్ అందజేసి సన్మానిచింది. ఈ మేరకు మైత్రి వాకర్స్ అసోసియేషన్ రాజీవ్‌నగర్ వారు అలాగే కళ్యాణ్‌నగర్ వెంచర్ 3 కమిటీ ఆద్వర్యంలో శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగం ఉందికదా నాకేంటి అనుకోకుండా తమ వద్దకు సమస్యలతో వచ్చిన వారికి తన వంతు సహాయం చేయడంతోపాటు ప్రతీ సామాజికి సేవలో పాలు పంచుకోవడం శ్రీనివాస్ రెడ్డికి ముందునుంచి అలవాటుగా మారిపోయింది. పేద ప్రజల ఆకలి తీర్చడానికి అన్నదానాలు అలాగే మూగ జీవులైన కుక్కలకు అహారం అందజేయడం ఎంతో పుణ్య కార్యక్రమం. ఈ మేరకు ఆయన అందజేస్తున్న సేవలను గుర్తుంచి నేడు డాక్టరేట్‌తో సత్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు సమ్మెట గాంధీ, మైత్రి వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రమాయన్, రంగారెడ్డి, కాసు శ్రీనివాస్, మంగరాజు, రమేష్ , వెంకటేశ్వరరావు, ప్రమోద్, పోలి రెడ్డి, కళ్యాణ్‌నగర్ కమిటీ అధ్యక్ష్యులు నర్సింహారావు, సభ్యులు రాజశేఖర్, వీర రాఘవ చౌదరి, పరకాల మీన, వీరేందర్ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అబ్దుల్లాపురమేట్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ :స్థానిక శ్రీ చైతన్య స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. నాగరాజు మాట్లాడుతూ యోగ సాధన దినచర్యలో భాగం కావాలని, విద్యార్థి దశనుండి యోగ ని దిన చర్యలో భాగం చేసుకోవాలన్నారు, శారీరక, దృష్టి సామార్థ్యాన్నిపెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసం అవసరమని అన్నారు. అష్టాంగ యోగ మార్గాలను ప్రతి వ్యక్తి సాధన చేయాలని, యోగా దినచర్యలో భాగం కావాలని, యోగ విద్యను ఆచరించడం వల్ల వ్యక్తితో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శ్రీ చైతన్య పాఠశాలలో యోగ పఠ్యాంశంలో భాగమని , విద్యార్థులు పాఠశాలలో క్రమంగా యోగ సాధన చేస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అష్టాంగ యోగ మార్గాలను పాటించే విధానాన్ని, సూర్యనమస్కారాల ఉపయోగాన్ని, క్రియలు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలను ప్రదర్శించారు . ఈ కార్యక్రంలో ముఖ్య అథిలుగా పాల్గొన్న ఏ.జి.ఎం కాశిమ్ అలీ , కోఆర్డినేటర్స్ , రమేష్, తులసి, మహాలక్ష్మి,ముఖ్య అతిథిలుగా విచ్చేసిన లష్కార్గుడా గ్రామపంచాయతీ సెక్రటరీ బాబితా, టెక్నీకల్ అసిస్టెంట్ పద్మ, కారోబార్ రాములు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ జంగం విద్యార్థులను అభినందించి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రం లో డీన్ . శ్రీకాంత్, ప్రైమరీ ఇంచార్జి అనూష, ప్రీ ప్రైమరీ ఇంచార్జి మనీషా , బోధన , బోధనేత సిబ్బంది పాల్గొని యోగ సాధన చేసారు,ఇందులో భాగంగా శ్రీ చైతన్య స్కూల్స్ ఛైర్మెన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు , డైరెక్టర్ శ్రీ విధ్యగారు, విద్యార్థులకు అభినందించి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

# జంతు ప్రేమికుడు–సంఘ సేవకుడు త్రిమూర్తి పిళ్లైయ్‌ను అభినందించిన హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ ,మేజర్‌న్యూస్ః నాంపల్లి ఏరియా ఆసుపత్రి వెనుక భాగంలో జంతు ప్రేమికుడు,సంఘ సేవకుడు వికలాంగుడు అయిన త్రిమూర్తి పిళ్లైయ్ మెకానిక్ దుకాణాన్ని హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం ఆదివారం సందర్శించి,మూగ జంతువులకు అందిస్తున్న సేవలపట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక, ప్రత్యేకంగా త్రిమూర్తి పిళ్లైయ్‌ను ప్రత్యేకంగా అభినందించడమేగాక, వికలాంగుడుగా ఉండి, మెకానిక్ వృత్తిలో రాణించి, తనతోపాటు ఇతరులకుకూడ ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం త్రిమూర్తి పిళ్లైయ్ మాట్లాడుతూ తాను గత కొన్ని దశాబ్దాలుగా మూగ జంతువులు అయిన పక్షులకు,గద్దలకు ఆహారాన్ని అందజేస్తున్నట్లు,కోతులకు,ఆవులకుకూడా ఆహారాన్ని అందజేస్తుంటానని,తాను సంపాదించిన సంపాదనలోనే కొంతమేరకు మూగ ప్రాణుల ఆకలిని తీర్చేందుకు తాను గత కొన్ని దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నానని ఆయన చెప్పారు. తనకు మూగ ప్రాణులంటే ఎంతో ప్రాణమని,అందుకే తాను మూగ ప్రాణులకు నిత్యం ఆహారాన్ని,తాగునీటిని సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. తన మెకానిక్ షెడ్‌కు హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తంగారు వచ్చినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని,ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు త్రిమూర్తి పిళ్లైయ్ తెలిపారు.

## కంపెనీ మాజీ యాజమాని కార్యాలయానికే కన్నంవేసిన నిందితుడిని అరెస్టు చేసిన బేగంపేట్ పోలీసులు–నార్త్ జోన్ క్రైమ్ టీమ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కంపెనీలో పనిచేస్తున్న వ్యక్తి ప్రవర్తన సరిగ్గా లేకపోవడం, కంపెనీ యాజమాని, అతన్ని విధులనుంచి తొలగించడంతో, యాజమానిమీద కక్ష పెట్టుకుని,ఏకంగా కంపెనీ కార్యాలయంలోగల బీరువాలోనున్న రూ.46.4లక్షల నగదు డబ్బును గొద్రేజ్ తాళాన్ని విరగ్గొట్టిన నిందితుని బేగంపేట్ పోలీసులు,నార్త్ జోన్ క్రైమ్ టీమ్ పోలీసులు సంయుక్తంగా సి.సి.కెమెరాలద్వారా నిందితుడిని కేవలం ఆరు గంటల్లోనే చోరీ కేసును ఛేధించినట్లు నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆమె వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని సరాయ్ లోని పూర్‌లీ ప్రాంతానికి చెందిన గిరిధరి సింగ్ (28),బాధితుడి కంపెనీలో మూడేళ్ళపాటు ఎంతో నమ్మకంతో విధులు నిర్వహించేవాడని, గత ఆరు నెలల క్రితం కంపెనీవారు అతని సత్ ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో,అతన్ని విధులనుంచి తొలగించడం జరిగిందన్నారు. బాధితుడి కంపెనీ క్యాబిన్‌లో నగదు డబ్బులు ఉన్న విషయం తెలుసుకున్న ఈ నిందితుడు గోద్రేజ్ తాళాన్ని ఎంతో చాకచక్యంగా విరగ్గొట్టి బీరువాలోనున్న రూ46లక్షల నగదును దొంగిలించి పరారీ అయ్యాడని,జరిగిన చోరీకి సంబంధించిన కంపెనీ తరపున బాధితుడు నేరుగా బేగంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదును స్వీకరించిన తమ పోలీసులు ప్రత్యేకంగా నిందితుడికోసం అన్ని సి.సి. కెమెరాలను సమీక్షి ంచి, నిందితుడు సికింద్రాబాద్ నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో మధ్యప్రదేశ్‌కు చోరి సొత్తుతో వెళ్ళుతుండగా, ఆదిలాబాద్ పోలీసులకు పూర్తి సమాచారం అందించడంతో, మధ్యప్రదేశ్ బార్డర్ పోలీసులు అతన్ని అడ్డుకోవడంతో, నిందితుడిని తమ పోలీసులు అరెస్టుచేసి, అతనివద్దనుంచి రూ.46లక్షల నగదు డబ్బులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. పి. ఆశోక్,బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి. పి. గోపాలకృష్ణ మూర్తి,ఇన్‌స్పెక్టర్ బి. ప్రసాద్‌రావు, డి.ఐ. జి. శ్రీనివాస్,ఎస్.ఐ.టి. శ్రీధర్,నార్త్‌జోన్ క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



### నూతన కెమెరాలను ప్రారంభించిన కార్పొరేటర్

### ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం : సిఐ వెంకటరెడ్డి

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, అల్లాపూర్ సిఐ వెంకటరెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీకెమెరాలు ప్రజల భద్రతకు ఎంతో తోడ్పడతాయని, ఈ కెమెరాలతో కాలనీలో ఏ సంఘటన జరిగినా ఇట్టే వేగంగా పట్టుకోవచ్చని అన్నారు. సిఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. కాలనీలో వృద్ధులు, పిల్లలు, మహిళల రక్షణకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అలాగే శ్రీ వివేకానంద నగర్‌ను ప్రతి కాలనీ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివినగర్ అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస్‌రావు, చెవ్వూరు మధుసుదనరావు, తుంగం శ్రీనివాసరావు, రోణంకి జగన్నాథం, రామకృష్ణ, బండారు ప్రసన్నాంజనేయులు, ఈదరాడ సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, సింహాచలం, శన్ముఖ రావు, సుందర శేషారావు, కొండం శ్రీనివాస్‌రెడ్డి, నవులూరి రోశయ్య, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

సైదాబాద్ : భవనం పై నుంచి దూకి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం సైదాబాద్ లోకయుక్త కాలనీ లోని నయాగరా అపార్ట్మెంట్లో రెండవ అంతస్తులో కుటుంబంతో కలిసి నివసించే వేణుగోపాల్ రెడ్డి జువెనల్ శాఖలో విధులు నిర్వహించి వాలంటరీ రిటైర్ అయ్యారు శనివారం సాయంత్రం అపార్ట్మెంట్ నుంచి కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# నవ సమాజ నిర్మాణానికి జర్నలిస్టుల కృషి వెలకట్టలేనిది...

- జర్నలిస్టులు నిజానిజాలు నిర్భయంగా వెలికి తీయాలి
- మేడిపల్లి ఇన్స్పెక్టర్ గొవింద్ రెడ్డి..
- మేడిపల్లి నూతన కమిటీని సన్మానించిన సీఐ...



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 22:** నవ సమాజ నిర్మాణానికి జర్నలిస్టులు కృషి చేస్తూ నిజానిజాలు నిర్భయంగా వెలికి తీసే వార్తలను ప్రజలకు అందించాలని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మేడిపల్లి ఇన్స్పెక్టర్ గొవింద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా మాజీ అధ్యక్షుడు కల్నూరి ఎల్లయ్య,మాజీ కోశాధికారి ననుబోతు రాము యాదవ్,నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వద్దేమాన్ సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్ లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. సీఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న దుండగులను కఠినంగా శిక్షించాలి

- కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 22): భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్‌లో గుర్తుతెలియని దుండగులు భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాని ధ్వంసం చేసిన దుండగులను బహిరంగంగా శిక్షించాలని ఆయన అన్నారు. అంబేద్కర్ ఒక కులానికి, మతానికి కాదని సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం పని చేసిన గొప్ప నాయకుడు అని విగ్రహాన్ని కూల్చితే రెట్టింపు స్థాయిలో ఆయన భావాజాలం ప్రజల్లోకి వెళ్తుందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# సీపీఎం పార్టీ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న సీపీఎం పార్టీ కార్యదర్శి యాదయ్య

**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 22):** కందుకూరు మండల కేంద్రంలో ఆదివారం సీపీఎం పార్టీ శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులకు జిల్లా పార్టీ సభ్యులు డి.రాంచందర్ అధ్యక్షత వహించగా జిల్లా పార్టీ కార్యదర్శి పగడాల యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అంతర్జాతీయంగా అమెరికా నియంతృత్వ దోరణితో యుద్ధానికి పాల్పడుతుందని,పొరుగు దేశాలలో యుద్దాలు జరుగుతుంటే వాటిలో ఆజ్యం పోస్తూ ఇజ్రాయిల్ దేశానికి మద్దతు పలకడం దారుణమన్నారు. భారత ప్రధాని మోడి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆజ్ఞల ప్రకారం దేశాన్ని పరిపాలిస్తున్నారని విమర్శించారు. మత ఉన్మాదంతో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మనువాద సిద్ధాంతాలతో హిందూ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అపరేషన్ కగారు పేరుతో హత్యలు చేస్తున్న మోడి ప్రభుత్వాన్ని దింపడం కోసం కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, జిల్లా సెక్రటరీ సభ్యురాలు కవిత, ఆమనగల్లు,కందుకూరు, మహేశ్వరం కార్యదర్శులు శివశంకర్, ఏర్పుల శేఖర్,బుట్టి బాల్‌రాజ్, సీఐటీయు నాయకులు గుమ్మడి కుర్మయ్య, పెంటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు బీఏఎస్ స్కూల్‌లో 35 సీట్లకు ప్రవేశాలు

- జూన్ 27 వరకు దరఖాస్తుల గడువు
- జిల్లా అధికారి జి. వినోద్ కుమార్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 22):** 2025-26 విద్యా సంవత్సరానికి గిరిజన బాలబాలికల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు మొత్తం 35 సీట్లు మంజూరు చేయబడినట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సీట్లలో 3వ తరగతికి 17, 5వ తరగతికి 9, 8వ తరగతికి 9 సీట్లు కేటాయించబడ్డాయి. లంబాడా, ఎరుకుల తదితర గిరిజన ఉపకులాలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తుల స్వీకరణ గడువు 2025 జూన్ 17 నుండి జూన్ 27 సాయంత్రం 5:00 గంటల వరకుగా పొడిగించబడింది. దరఖాస్తు ఫారములు ఉచితంగా జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో లభ్యమవుతాయి.

**దరఖాస్తుతో పాటు కింద పేర్కొన్న ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా జతపరచాలి:**

కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికెట్, తాజాగా తీసిన రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు. పూర్తిగా భర్తీ చేసిన దరఖాస్తును సంబంధిత పత్రాలతో కలిసి గడువులోపు సమర్పించాలని ఆయన సూచించారు. జూన్ 27 తర్వాత అందిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 99591 59629 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## కేజీబీవీలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 22) :**

చేవెళ్ల కేజీబీవీలో మహిళ అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అతిథి అధ్యాపకులుగా బోధించడానికి భోటనీ, కెమిస్ట్రీలకు సంబంధిత పీజీ బీఈడీ సబ్జెక్టులో అర్హత కలిగిన వారు ఎంఎల్టీ (మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్) బోధించడానికి ఎండి పాథాలజీ మైక్రో బయాలజీ బయో కెమెస్ట్రీ, ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ బయో కెమెస్ట్రీ ఎంఎల్‌టీ బీ ఫార్మసీ జెనెటిక్స్ ఎంబీబీఎస్, ఎంహెచ్ఎంఎస్ పీజీడీ క్లినికల్ బయో కెమెస్ట్రీ పై వాటిలో ఏదైనా అర్హత కలిగిన అభ్యర్థులు కేజీబీవీ చేవెళ్లలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అలాగే డే వాచ్‌మెన్ మహిళలు పోస్టు కొరకు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9100439368కు సంప్రదించాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 22): సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ , డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, జలీల్, కృష్ణయ్య, అంబు, వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.